1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 165 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 03 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 165 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 03 May 2025 PAGES : 8 PRICE : 3/-

# 'అమరావతి'కి సహకరిస్తాం..

## ఏపీ కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలు: మోదీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 2)

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. "దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

**చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు..**

"టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది" అన్నారు.

**పవన్ జీ.. ఇది మనమే చేయాలి..**

"ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వర స్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నా" అన్నారు. "ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.




**కనెక్టివిటీకి కొత్త అధ్యాయం..**

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగ పడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రా లకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ – మిగతా 2లో



## మంచి పని చేసేటప్పుడు రాజకీయాలు ప్రస్తావించం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 2)

జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపడతామంటూ కేంద్రం తీసుకున్న నిర్ణయం బిహార్ ఎన్నికల కోసమే అంటూ వస్తున్న అభిప్రాయాలను తాను సమర్థించనని, మంచి పని చేసే సమయంలో రాజకీయాలు ప్రస్తావించటం తనకు ఇష్టముండదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు(ఏఐసీసీ) మల్లికార్జున ఖర్గే అన్నారు.

**కులగణనకు రూ.575 కోట్లు సరిపోవు**

**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

ఈనాడు, బెంగళూరు: జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపడతామంటూ కేంద్రం తీసుకున్న నిర్ణయం బిహార్ ఎన్నికల కోసమే అంటూ వస్తున్న అభిప్రాయాలను తాను సమర్థించనని, మంచి పని చేసే సమయంలో రాజకీయాలు ప్రస్తావించటం తనకు ఇష్టముండదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు(ఏఐసీసీ) మల్లికార్జున ఖర్గే అన్నారు. అయితే జనాభా లెక్కలకు కేటాయించిన రూ.575 కోట్లు ఇప్పుడు సరిపోవని పేర్కొన్నారు. గురువారం ఆయన బెంగళూరులో మాట్లాడారు. కాంగ్రెస్ రెండేళ్లుగా కులగణన కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తుంటే అది ఇప్పుడు స్పందించిందని, నిజంగా దీనిపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తాజా బడ్జెట్‌లోనే అందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఉండేదని చెప్పారు. ఈ చాలీచాలని నిధులతో ఒక్క ఉత్తర్‌ప్రదేశ్ గణన కూడా చేయలేమని విమర్శించారు. పదేళ్ల కిందట కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు 165 కోట్లను ఈ పనికి కేటాయించినట్లు గుర్తు చేశారు. అలాగే రిజర్వేషన్ పరిమితిని సైతం 50 శాతానికి మించి సవరించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించేలా రాజ్యాంగాన్ని సవరించే అవకాశాన్ని కాంగ్రెస్ గతంలో కల్పించినట్లు ఖర్గే గుర్తు చేశారు.

## పహల్గాం ఘటన.. పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 2)

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు భగ్గుమంటున్నాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న దాయాది ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం యోచన చేస్తోంది. ఆమేరకు రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ కు ప్రణాళికలు రచిస్తోంది. వాటిలో భాగంగా ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రేలిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి. ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్‌కు అందే 7 బిలియన్ డాలర్ల సాయంపై ఆందోళనలు వ్యక్తంచేయనుంది. ఇవే జరిగితే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన పాక్‌కు శరాఘాతమే.

**అసలు ఎఫ్‌ఏటీఎఫ్ అంటే ఏమిటీ..?**

అక్రమ మార్గాల్లో వచ్చే నగదు చీకటి కార్యకలాపాలకు, ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయి. చాలా వెనకబడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చేవిధంగా ఉంటాయి. ఇటువంటి పనులను నిరోధించడానికి ఆర్థిక చర్యల కార్యదళాన్ని ఏర్పాటుచేశారు. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీనిని ప్రారంభించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా ఇవి కొన్ని నిబంధనలు ప్రవేశ పెట్టాయి. జీ7 దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది. వీటి అమలు, నిర్వహణ లోపాలకు ఆయా దేశాలు బాధ్యత స్వీకరించేలా చేయడం ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్‌ఏటీఎఫ్) విధి. ఇక, ఎఫ్‌ఏటీఎఫ్ అనుమానాస్పద దేశాల జాబితా (గ్రే లిస్టు)లో ఉండటం ఇస్లామాబాద్‌కు కొత్తేమీ కాదు. నిషేధిత జాబితా (బ్లాక్ లిస్ట్)లో ప్రవేశిస్తే పాకిస్థాన్‌కు విదేశీ పెట్టుబడులు రావడం గగనంగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ నుంచి వచ్చే రుణాలూ కష్టతరం కానున్నాయి.ఆర్థికంగా దివాలా తీసి ఐఎంఎఫ్ రుణం కోసం దేహీ అంటోంది. నిత్యావసరాలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరిగి పాక్ ప్రజలు సతమతమవుతున్నారు. ఆర్థిక అస్థిరతకు తోడు రాజకీయంగా కూడా కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలకు పాకిస్థాన్ నిధులు దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రకటించిన ఏడు బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై భారతదేశం ఆందోళనలను లేవనెత్తుతుందని భావిస్తున్నారు. మూడేళ్ల కాలానికి ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్-పాక్‌ల మధ్య ఒప్పందం ఖరారైంది. -మిగతా 2లో

## పహల్గాం ఉగ్రవాదుల్ని వేటాడి పట్టుకుంటాం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 2)

పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ప్రతి ఉగ్రవాదినీ వేటాడి పట్టుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతినపూనారు. ఉగ్రదాడిని హేయమైన చర్యగా అభివర్ణిస్తూ ఉగ్రవాదులు అందుకు తగిన ప్రతిఫలం అనుభవించేలా చేస్తామని గురువారమిక్కడ ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏ ఒక్క ఉగ్రవాదినీ విడిచిపెట్టబోదని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. "26 మందిని హతమార్చి విజయం సాధించేశామని అనుకోవద్దు. మీరు చట్టానికి జవాబు చెప్పేలా చేస్తాం" అని ఉగ్రవాదుల్ని ఉద్దేశించి అమిత్ షా అన్నారు.



## అక్రమ కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలి



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 2)

అక్రమ నిర్మాణాల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అలాంటి నిర్మాణాల క్రమబద్ధీకరణకు వెసులుబాటు కల్పించరాదని దేశంలోని న్యాయస్థానాలకు సుప్రీంకోర్టు సూచించింది. ఈ మేరకు జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం గురువారం పేర్కొంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిని కాపాడేందుకు న్యాయస్థానాల్ని ఉపయోగించుకునే తత్త్వం తమనెవరూ శిక్షించలేరన్న భావనతో కూడుకున్న సంస్కృతికి దారితీస్తుందని హెచ్చరించింది. "అందుకే న్యాయస్థానాలు అక్రమ కట్టడాల -మిగతా 2లో

# 'అమరావతి'కి సహకరిస్తాం..



నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం" "వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీమాల్ అభివృద్ధి చేస్తున్నాం"

**విశాఖలో యోగా డేకు హాజరవుతా**

"విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు" అని ప్రధాని తెలిపారు.























### పహల్గాం ఘటన.. పాక్‌పై

## భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?

పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటిలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి.

## అక్రమ కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలి

విషయంలో కఠినంగా వ్యవహరించాలి. అధికారిక అనుమతిలేకుండా నిర్మించిన కట్టడాల చట్టపరమైన క్రమబద్ధీకరణను ప్రోత్సహించ కూడదు" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. చట్టపాలనను పరిరక్షించాల్సిన బాధ్యత న్యాయస్థానాలది, ఆ బాధ్యత ఉల్లంఘించడానికి వీల్లేనిది, ప్రజల మేలు కోసం చట్టాన్ని ఉపయోగించినప్పుడు దాని శక్తి ఇనుమడిస్తుందని పేర్కొంది. అక్రమ కట్టడాలకు సంబంధించి కోల్‌కతా హైకోర్టు వెలువరించిన ఆదేశాలను సవాలుచేస్తూ దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. అక్రమ కట్టడాల కూల్చివేతకు చర్యలు తీసుకోవాలని హైకోర్టు కోల్‌కతా పురపాలక సంస్థను ఆదేశించడాన్ని సమర్థించింది. తన కక్షిదారు భవన క్రమబద్ధీకరణకు అభ్యర్థించడానికి అవకాశం కల్పించాలంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది చేసిన వాదనను తిరస్కరించింది.

# కిశోరి వికాసం

## బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 2)**

కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని ఐసిడిఎస్ కనిగిరి ప్రాజెక్ట్ అధికారి సరోజిని అన్నారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం నందు ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో కిశోర వికాసం శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కిశోర వికాసం కార్యక్రమం మే 2నుండి జూన్ 10 వరకు 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై శిక్షణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి,మహిళా పోలీస్ అనూష, ఎఎన్ఎంవి. శైలజ,సర్పంచ్ దమ్ము వెంకటయ్య,బంగారు బాల్యం సభ్యులు,గుడ్ హెల్ప్ రమేష్ బాబు,మెప్మా ఆర్ పి లు మస్తాన్ బి, మల్లేశ్వరి, సుజాత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గగనతల ఆంక్షలు.. 'రూటు' మార్చనున్న ఎయిరిండియా

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 2)**

పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారత విమానాలకు పాక్ గగనతలాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్లే విమానాలను ఎయిర్‌లైన్స్ సంస్థలు వేరే మార్గాలను అన్వేషించుకుంటున్నాయి. దీంతో నిర్వహణ ఖర్చు పెరుగుతోంది. వీటిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం వెతుకుతున్న ఎయిరిండియా. దేశీయంగా ఒక నగరాన్ని 'టెక్నికల్ స్టాప్'గా ఎంచుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్ నుంచి అమెరికాలోని షికాగో, న్యూయార్క్, వాషింగ్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, నెవార్క్ నగరాలతోపాటు కెనడాలోని టొరంటో, వాంకోవర్‌లకు ఎయిరిండియా విమానాలు నడుపుతోంది.




అమెరికాలోని వివిధ ప్రాంతాలకు వారానికి 71 సర్వీసులను నడుపుతుండగా.. ఇందులో 54 సర్వీసులు కేవలం దిల్లీ నుంచే ఉన్నాయి. అయితే, పాక్ గగనతలం మూసివేయడంతో అరేబియా సముద్రం మీదుగా ప్రత్యామ్నాయ మార్గాల్లో భారత్ విమానాలు వెళు న్నాయి.దీంతో ప్రయాణ గంటలు పెరగడం, అధిక ఇంధన వినియోగం, సిబ్బంది డ్యూటీ సమయం పెంచడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అమెరికా వెళ్లే ఎయిరిండియా విమానాలు.. ఇంధనం నింపడం కోసం ఐరోపాలోని వియన్నా (ఆస్ట్రియా), కోపెన్‌హాగెన్ (డెన్మార్క్) నగరాలను టెక్నికల్ స్టాప్‌గా చూసుకుంటున్నాయి. దీంతో ల్యాండింగ్ ఛార్జీలు, ఇంధనం ఖర్చులతో భారీ వ్యయం అవుతోంది.

అయితే, తాజా పరిస్థితుల నేపథ్యంలో దిల్లీ నుంచి అమెరికా వెళ్లే విమానాలకు భారత్‌లోనే 'టెక్నికల్ స్టాప్' ఉంటే బాగుంటుందనే ఎయిరిండియా భావిస్తోంది. ఇందుకోసం ముంబయి లేదా అహ్మదాబాద్‌లను ప్రత్యామ్నాయంగా చూస్తోంది. దీంతో యూరప్ నగరంలో ఆగాల్సిన అవసరం లేకుండా నేరుగా అమెరికా చేరుకునే అవకాశం ఉంటుంది.తాజా పరిణామాలకు సంబంధించి ఎయిరిండియా ఎండీ, సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ తన సిబ్బందికి శుక్రవారం కీలక సమాచారం ఇచ్చారు. ఇటీవల గగనతల ఆంక్షల కారణంగా యూరప్, అమెరికా రూట్లలో తాత్కాలికంగా నెట్‌వర్క్ సంబంధిత మార్పులు చాలా జరుగుతున్నాయని చెప్పారు. టెక్నికల్ స్టాపులను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందులో పురోగతి సాధించామన్నారు. మరిన్ని నాన్-స్టాప్ ఆపరేషన్లు త్వరలోనే పునరుద్ధరిస్తామని చెప్పారు.

# దివిసీమ తుపానులా అమరావతిని వైకాపా తుడిచేసింది: పవన్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 2)**

అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి.. లాఠీ దెబ్బలు తిన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి పునఃనిర్మాణం సభలో ఆయన ప్రసంగించారు. గతంలో రైతులను కలిసినప్పుడు 'మా కన్నీళ్లు తుడిచేదెవరు' అని అడిగినట్లు గుర్తు చేసుకున్నారు. అమరావతి ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్ అని అభివర్ణించారు. దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారని కొనియాడారు. అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు చెప్పారు.

"దివిసీమ తుపానులా గత ప్రభుత్వం అమరావతిని తుడిచేసింది. ధర్మయుద్ధంలో అమరావతి రైతులే విజయం సాధించారు. రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేం. వారి త్యాగాలకు జవాబుదారీగా ఉంటాం. రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటాం. రైతులు భూములు ఇవ్వడం మాత్రమే కాదు.. రాష్ట్రానికి భవిష్యత్‌నిచ్చారు. అమరావతి ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది. భవిష్యత్తులో మన విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లరు. అందరం కోరుకున్నట్లే చంద్రబాబు సీఎం అయ్యారు. ఆయన పాలనా దక్షతతో అమరావతిని అద్భుత రాజధానిగా తీర్చిదిద్దుతాం. అమరావతి రాష్ట్రానికే కాదు.. దేశానికే తలమానికంగా నిలుస్తుంది. అమరావతికి సహకరిస్తున్న మోదీకి ధన్యవాదాలు. భవానీ మాత మోదీని మరింత శక్తిమంతున్ని చేయాలి"అని పవన్ ఆకాంక్షించారు.

# వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను ఏమీ చేయలేరు: లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 2)**

ఒక్క పాకిస్థాన్ కాదు.. వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను ఏమీ చేయలేరని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు."నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారు" అన్నారు."ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి



మర్రిపూడి మండలంలో రెవెన్యూ సదస్సులు హాజరుకానున్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# త్రిపురాంతకం మండలంలో రేషన్ మాఫియా హవా!

## గోదాముల నుంచే అక్రమ రవాణా
## జాయింట్ కలెక్టర్ తనిఖీకి ప్రజల నిరీక్షణ
## యర్రగొండపాలెం నియోజకవర్గంలో చౌక దుకాణాల్లో సంచలనం



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 2)**

త్రిపురాంతకం మండలంలో రేషన్ మాఫియా ఆగడాలు తారాస్థాయికి చేరాయి. ప్రజలకు అందాల్సిన హక్కు రేషన్ బియ్యం. రేషన్ బియ్యం సరఫరాలో భరతకళా సూత్రాలు నడుస్తున్నాయని విశ్వసనీయ సమాచారం. రేషన్ బియ్యం గోడౌన్ నుండి బయటకు వెళ్లకముందే దారి మళ్లించబడుతుండటంతో ప్రజలకు తగిన రేషన్ చేరడం లేదు. ఈ పరిస్థితి పలు అనుమానాలకు తావిస్తోంది.

**గోదాములోనే మాఫియా వల అడ్డగోలు రికార్డులు**

త్రిపురాంతకం మండలంలోని కొన్ని రేషన్ గోదాముల్లో బియ్యం నిల్వలు పూర్తిగా విడుదల కాకుండానే కొంత మొత్తం మాఫియాకు చేరుతున్నట్లు సమాచారం. ఈ రేషన్ సరుకులు మార్కెట్లో అమ్మకానికి దారి మళ్లించి, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న శక్తులు పెచ్చులూడుతున్నట్లు తెలుస్తోంది. చాలాచోట్ల రేషన్ మైనస్‌లో ఉందన్నది, స్థానిక ప్రజలే చెబుతున్నారు.

**డీలర్లే మౌనంగా ఒప్పుకుంటున్నా..!**

ఒక్కో దుకాణంలో నెలకు వస్తున్న రేషన్ సరుకులు సరిపోవడం లేదన్న

వాస్తవం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. కొందరు డీలర్లు కూడా ఈ దందా జరుగుతున్నదీ, అధికారుల పరిశీలన వల్లే అది బయటపడతుందన్న దాని పై ఓ రకమైన అంగీకారమే వ్యక్తం చేస్తున్నారు. ఇది మరింత కలకలం రేపే అంశం.

**జాయింట్ కలెక్టర్ రంగంలోకి దిగితే...**

త్రిపురాంతకంలో జరుగుతున్న తతంగం పై జిల్లా జాయింట్ కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారని, త్వరలో స్వయంగా త్రిపురాంతకం మండలాన్ని సందర్శించనున్నారని విశ్వసనీయ సమాచారం. అధికారులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది ఇప్పటికే కొంతమంది మాముళ్ళ మత్తులో జోగుతున్న అధికారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నదన్నది అక్షర సత్యం.

**ప్రజల ఆకాంక్ష – చర్యలు తక్షణమే కావాలి**

పేదల జీవితాల్లో ముఖ్యమైన పాత్ర పోషించే రేషన్ వ్యవస్థను కాపాడాల్సిన అవసరం అధికారుల పై ఉంది. ప్రతి కిలో బియ్యం గమ్యం చేరే దాకా ట్రాక్ చేసే విధానాన్ని తీసుకురావాలని, నియమితులైన గోడౌన్ సిబ్బంది పై నిఘా పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరి అధికారులు ఆ విధమైన చర్యలు చేపడతారో లేదో చూడాలి మరి..!

# అమరావతి పునర్నిర్మాణ సభకు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

## బస్సులను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బి ఎన్ విజయ్‌కుమార్, ఎంపి మాగుంట





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 2)**

అమరావతి పునర్నిర్మాణ సభకు ఒంగోలు నుంచి భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఒంగోలు మినీ స్టేడియం నుంచి దాదాపు 60 బస్సులుపైనే అమరావతి సభా ప్రాంగణానికి తరలి వెళ్లాయి. బస్సులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి జెండా ఊపి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ సభకు ప్రధాని నరేంద్ర మోడీ రావడం అదృష్టంగా భావించాలని, 65 వేల కోట్లతో పునర్నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని, మొత్తం లక్ష కోట్ల రూపాయలు ఈ అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో చేపట్టబోతున్న పునర్నిర్మాణ పనులు రెండున్నర ఏళ్లల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించడం ఆయన పట్టుదలకు నిదర్శనమని అన్నారు. మొత్తం 40 వేల ఎకరాలు ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని,రైతులు కూడా కూడా తమ భూములను స్వచ్ఛందంగా ఇవ్వడానికి ముందుకు రావడం భారతదేశ చరిత్రలో గొప్ప అధ్యయమని అన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ అమరావతిని ప్రజలకు అంకితం చేసేందుకే ప్రధాని వస్తున్నాడని, జిల్లా నుండి దాదాపు 200 బస్సులు వెళుతున్నాయని ఒంగోలు నుండి 60 బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. అసెంబ్లీ సెక్రటేరియట్ వివిధ కార్యాలయాలు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ఈరోజు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్సులో మంచినీరు ఓ ఆర్ఎస్ పులిహోర అరటిపండు ఇతర ఆహార పదార్థాలు ఉంచుతున్నామని, ఎండ కారణంగా ఎవ్వరికీ ఏ ఇబ్బంది (తరువాయి 4లో...)

# జన గణన, కుల గణనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది

## టైం లైన్ ఏది....డెడ్ లైన్ ఎప్పుడు మోడీ జీ
## కాశ్మీర్, పహల్గాం దుర్ఘటన నుంచి దేశ ప్రజల దృష్టిని మరలించేందుకే
## తీవ్రవాదుల దాడి జరిగి 10 రోజులైనా ఒక్క తీవ్రవాదిని పట్టుకొని మోడీ సర్కార్
## గత 11 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ , రాహుల్ గాంధీ ఒత్తిడి చేస్తున్న
## మిన్న కుండి బీహార్, ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసమే
## కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 2)**

కేంద్ర ఎన్డీఏ సర్కార్ నిన్న కేంద్ర మంత్రిమండలి సమావేశం జనగణతో పాటు కులగననకు అనుమతిస్తూ తీర్మానించడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత 11 సంవత్సరాలుగా జనగణతో పాటు కుల గణన చేపట్టాలని మోదీ ప్రభుత్వాన్ని పలు పర్యాయాలు పార్ల మెంట్, రాజ్యసభ, లోక్సభల్లో ఇంటా, బయట ప్రశ్నించి ఒత్తిడి తెచ్చిన మిన్న కుండి ఒక పక్క కాశ్మీర్, పహల్గాం లాంటి దుర్ఘటన జరిగిన నేపథ్యంలో పాకిస్తాన్‌కి గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇలాంటి ప్రకటన చేయడం దేశ ప్రజల దృష్టిని మరలించడమేనన్నారు. రానున్న 6 నెలల్లో జరగనున్న బీహార్, ఉత్తరప్రదేశ్ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి రాజకీయ అవసరాల కోసం తీసుకున్న రాజకీయ ఎత్తుగడని అన్నారు. ఏది ఏమైనా ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకు ఇలాంటి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. దేశంలో దాదాపు 142 కోట్ల మంది జనాభా ఉన్నారని దాదాపు 30 కోట్ల పైగా నివాసిత గృహాలు ఉన్నాయనీ సైదా అన్నారు ప్రతి ఇంటికి వెళ్లి నిష్పక్షపాతంగా జనగణతో పాటు కులగన, సామాజిక ,ఆర్థిక పరిస్థితులపై పూర్తిస్థాయిలో గణాంకం చేపట్టాలని ఆయన అన్నారు. రానున్న బీహార్ రాష్ట్ర ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిజెపి, మోడీ ప్రభుత్వం ఇంత తొందరగా (తరువాయి 4లో...)

# అమరావతి పునర్నిర్మాణ సభకు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు



కలగకుండా చూస్తున్నామని దామచర్ల పేర్కొన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి కూడా భారీ ఎత్తున అమరావతి పునర్నిర్మాణ సభకు ఇప్పటికే వెళ్లడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జెసి గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సింగరాజు రాంబాబు, తాత ప్రసాద్, బండారు మదన్, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, పప్పు శ్రీనివాసరావు, గోగినేని రామారావు, మహిళా నాయకులు ఆర్ల వెంకటరత్నం, కే. కుసుమ కుమారి, బీరం అరుణ రెడ్డి, నాలం నరసమ్మ, ఉప్పలపాటి నాగేంద్రం, కొక్కిలిగడ్డ లక్ష్మి, టి. రమాదేవి, నిడమనూరి పావని, ప్రభావతి, కార్పొరేటర్లు, టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.













# కిశోర వికాసం పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 2)



మండల కేంద్రంలోని ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో కొల్లూరుపాడు-1, కరేడు సెక్టర్ లోని ఇందిరా నగర్ కాలనీలో శుక్రవారం కిషోరి వికాసం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో కిషోరి బాలికలకు బాల్య వివాహాల నష్టాల గురించి, లింగ వివక్షత పట్ల అవగాహన, హెల్ప్ లైన్ నెంబర్ల గురించి తెలియజేయడం జరిగింది. ఈ దశలో వ్యక్తిగత శుభ్రత, పోషణ అవసరం గురించి తెలియజేయడం జరిగింది. కౌమార, బాల, బాలికల నాయకత్వం, హక్కుల రక్షణ, పోసో చట్టం, సాధికారిత వంటి కిషోర బాల బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఉలవపాడు సెక్టార్ సూపర్వైజర్ అంజమ్మ, లక్ష్మీ ప్రియ, సచివాలయం ఏఎన్ఎంలు పద్మ, హేమ, పార్వతి, సావిత్రి, కరేడు సెక్టార్ సూపర్ సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి, ఆశ వర్కర్ ధనమ్మ, మూడో సచివాలయం అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.





## జన గణన, కుల గణనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది

నిర్ణయం తీసుకున్నదని బీహార్‌లో దాదాపు 13 కోట్ల మంది జనాభా ఉన్నారని దాదా 10 కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన సుమారు 68 శాతం మంది వివిధ వెనుకబడిన వర్గాల వారు ఉన్నారు. వారి ఓట్లు రాబట్టుకునేందుకు బిజెపి, మోడీ ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేస్తుందని సైదా విమర్శించారు. మరో సంవత్సర కాలంలో ఉత్తర ప్రదేశ్ లో కూడా ఎన్నికల ఉన్నాయని అక్కడ కూడా బిజెపి పార్టీకి గండి పడిద్దనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని సైదా అన్నారు. ఏది ఏమైనా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తోనే మోడీ, అమిత్ షా ద్వయం దిగొచ్చారని సైదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో ఇచ్చేన టువంటి హామీ ప్రకారంగా తెలంగాణలో, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాలు జనగణ తో పాటు కులగనన చేపట్టిందని సైదా అన్నారు.

## మర్రిపూడి మండలంలో రెవెన్యూ సదస్సులు హాజరుకానున్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 2)

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు శనివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని మంత్రి కార్యాలయం నుండి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యం అతిథిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరామజనేయ స్వామి పాల్గొంటారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలోని ప్రజలు రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపంలో తీసుకురావాల్సిందిగా తెలిపారు.

## పెంచలకోనకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షించనున్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సమన్వయ కమిటీ సమావేశానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరుకానున్నారు. శనివారం ఉదయం 10.30 గంటలకు పెంచలకోన ఆలయానికి చేరుకోనున్న మంత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి చేపట్టాల్సిన దర్శన ఏర్పాట్లపై వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి అధికారులతో సమీక్షించనున్నారు. ఆదివారం ఉదయం బద్వేలుకు చేరుకుని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠాన్ని మంత్రి ఆనం సందర్శించి, ఆలయంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 4 గంటలకు వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లిలో శ్రీ అంకమ్మ తల్లి ఆలయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి సందర్శిస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు ఏఎస్‌పేట మండలం హసనాపురంలో పెట్రోలు బంకును మంత్రి ప్రారంభిస్తారన్నారు.

## ఉపాధి పథకం.. రైతులకు ఊతం ఎంపీడీఓ పి సుజాత



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 2)

రైతన్నలు ఉపాధి హామీ పథకం కింద 100% సబ్సిడీతో రైతులకు పండ్ల తోటలు సుస్థిర ఆస్తులకు పునాదులని ఎంపీడీవో పి సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండ్ల తోటలు, పూల తోటలు సాగు చేయాలనుకునే రైతులకు ఉపాధి హామీ పథకం కింద పంటల సాగుకు ప్రభుత్వం సహాయం చేయనుంది. మార్కెట్లో పండ్లకు మంచి డిమాండ్ ఉండటంతో చాలామంది రైతులు పండ్ల తోటల సాగు వైపు మగ్గుచూపుతున్నారు. ఈ నేపథ్యంలో అటువంటి రైతులకు ప్రభుత్వం కూడా ఆసరాగా నిలుస్తుంది ప్రభుత్వ పథకమైన ఉపాధి హామీ కింద సాగు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఎవరైనా రైతులు దరఖాస్తు చేసుకున్నందుకు రైతు ధ్రువీకరణ, ఒప్పంద పత్రంతో వెలుగు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# కగార్ ఆపరేషన్‌ని ఆపాలి

# కర్రె గుట్ట నుంచి సాయుధ బలగాలను వెనక్కి రప్పించాలి

## మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 2)**

అటవీ, ఖనిజ సంపదలు, ప్రకృతి వనరుల్ని కార్పొరేట్ల సంస్థలకు అప్పగించే లక్ష్యంతో మధ్య భారతంలో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్‌లను, అమాయక ఆదివాసి గిరిజనుల ఊచకోతను తక్షణమే ఆపాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కగార్ ఆపరేషన్‌ని ఆపి, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని, మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని, మధ్య భారత దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఒంగోలులోని ప్రకాశం భవనం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.మోహన్ అధ్యక్షత వహించారు. కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆపరేషన్ కగార్ ఆదివాసీల అణచివేత చత్తీస్ ఘడ్, అబూజ్ మడ్ ప్రాంతంలో మొత్తం 4000 చదారపు కిలోమీటర్ల దట్టమైన అటవిప్రాంతంలో కొనసాగుతుందన్నారు. ఇందులో 237 గ్రామాల్లో గోండు,మోరియా,అబూజ్,హల్బా తెగ లకు చెందిన 35,000 మంది ఆదివాసులు జీవిస్తున్నారని, ఇక్కడ ఇనుప ఖనిజం, గ్రాఫైట్ సున్నపురాయి, యురేనియం,తదితర ఖనిజనిక్షేపాలు ఉన్నాయని,ఇవి కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు ప్రభుత్వం ఇప్పటికే 104 ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ఈ ఒప్పందం అమలులో భాగంగా మోడీ ప్రభుత్వం అమాయక ఆదివాసులపై హత్యాకాండ కొనసాగిస్తుందని, ఇప్పటికే అక్కడ 400 మంది ఆదివాసీలు మరణించారని ప్రభుత్వమే లెక్కలు తేల్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకత్వంలో ఉన్న మోదీ ప్రభుత్వం దేశంలో ఉన్న చట్టాల నిబంధనలు గాని సాయుధ సంఘర్షణకు సంబంధించిన నియమాలు కానీ ఏమాత్రం పట్టించుకోకుండా మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలను భౌతికంగా నిర్మూలించేందుకు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా జరుగుతున్న ఈ మారణ హోమాన్ని , ఫాసిస్టు దాడిని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్రంతో చర్చలకు ఆహ్వానించడానికి మా పార్టీ బలపరుస్తుందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆ పని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండారెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ప్రజా కళా మండలి రాష్ట్ర కార్యదర్శి కోటి, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు నాంచార్లు , పిడిఎస్ యూ రాష్ట్ర నేత రాజశేఖర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, తదితరులు పాల్గొన్నారు.




# రైలు ఎక్కాలంటే ప్రయాణికులకు భయమేస్తుంది?

## ఎస్కార్ట్ ఉన్న జిఆర్‌పి, ఆర్పిఎఫ్ పోలీసులు ఏమి చేస్తున్నట్లు దొంగతనం జరిగినప్పుడు స్పందిస్తారే తప్ప తర్వాత ప్రయాణికుల భద్రత ఏమాత్రం పట్టించుకోరు - ప్రయాణికుల ఆరోపణ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)**

ఇటీవల కాలంలో ఇంటి నుంచి ప్రయాణికులు వేరే ప్రదేశాలకు పోవాలంటే భద్రత పూర్తిగా కరువైందని ప్రజలు వాపోతున్నారు. అటు ఆర్టీసీ బస్సు ఎక్కాలి అన్న, ప్రైవేటు ట్రావెల్స్ లో పోవాలన్న, ఫ్లైట్, విమానంలో పోవాలన్న, పూర్తి భద్రత ఉందన్న రైల్లో ప్రయాణం ప్రయాణించాలన్న ప్రయాణికులకు పూర్తి భద్రత కరువైందనడంలో సందేహం లేదు. అందుకు మచ్చుకో ఇటీవల రైళ్లల్లో జరిగిన దొంగతనాలే ప్రధాన కారణం. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని విజయవాడ గూడూరు మధ్య ఇటీవల కాలంలో పలు రైళ్లల్లో దొంగతనాలు జరిగాయి. దీంతో రైలు ఎక్కాలంటేనే ప్రయాణికులు బంబేలులేత్తుతున్నారు. కానీ సహజంగా రైళ్లలో రిజర్వేషన్ చేసుకున్న తర్వాత ఆ కంపార్ట్మెంట్లో జిఆర్‌పి, ఆర్పిఎఫ్ పోలీసు భద్రత పూర్తిగా ఉంటుంది. కానీ ఇటీవల కాలం పరిధిలో మూడు కంపార్ట్మెంట్లకు ఒక జి ఆర్ పి, ఒక ఆర్పిఎఫ్ ఇవ్వటం వల్ల ఆ కంపార్ట్మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులకు పూర్తి భద్రత లేకుండా పోయింది. కావలి, నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య చోరీలు ఇటీవల కాలంలో జోరుగా జరుగుతున్నాయి. దుండగులు రాత్రి వేళ రైల్వే సిగ్నల్స్ ను ఆపి టెంపర్ చేయడం ఒక విషయమైతే, క్రాసింగ్ కోసం చిన్న రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైలు ఆగినప్పుడు ప్రయాణికుల మెడల్లోని చైన్లను లాక్కొని వెళ్ళిపోతున్నారు. అల్లూరు, శ్రీ వెంకటేశ్వర పాలెం రైల్వే స్టేషన్లో వద్ద ఇటీవల జరిగిన చోరీలే ట్రైన్ కి ప్రధాన నిదర్శనం. రిజర్వేషన్ బోగీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రైళ్లలో జరిగే చోరీలు నివారించేందుకు అదనపు గస్తీని పెంచాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అందులో భాగంగా ప్రతి రైలులో స్త్రీలకు వేరుగా ఒక కంపార్ట్మెంట్ కేటాయిస్తారు. ఆ కంపార్ట్మెంట్లో స్త్రీలు మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుంది. కానీ దానిలో కొంతమంది స్త్రీల ప్రోత్సాహంతో పురుషులు కూడా కంపార్ట్మెంట్లో ఎక్కి నిత్యం కొన్ని ట్రైన్లలో ప్రయాణిస్తుండడం అదేమని స్త్రీలు ప్రశ్నిస్తే వారితో వాదోపవాదనలు దిగడం పరిపాటే అయిపోయింది. ఈ విషయంపై కూడా స్త్రీల కంపార్ట్మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# మా ఇళ్ల స్థలాలు లాక్కోవద్దు

## యానాదుల చైతన్య వేదిక కమిటీ

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 2)**

మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. కానీ ఇండో సోలార్ , బీపీసీఎల్ కంపెనీల భూముల సేకరణలో మేము తరతరాలుగా ఉంటున్న ఇల్లు స్థలాలు లాక్కోవద్దు అని కరేడు ఇందిరానగర్ కాలనీ యానాదుల చైతన్య వేదిక నిర్ణయం తీసుకున్నారు. గిరిజన యానాదులమైన మా ఇళ్ల స్థలాలు లాక్కోవద్దన్నారు. మర్రి చెట్టు లాంటి మేజర్ పంచాయతీ అయినా కరేడు చుట్టుపక్కల పాట పాలయాలు పల్లి పాలాలు ఆయా గ్రామాలకు ఎలాంటి న్యాయం జరిపితే అదే విధంగా యానాదులమైన మాకు పంచాయతీ నిర్ణయాలు అనుసరించి నడుచుకుంటామన్నారు. ఇది గ్రామ కమిటీ నిర్ణయం ఈ యొక్క కార్యక్రమంలో అయితే బాలకోటయ్య అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు కత్తి రాంబాబు, కోశాధికారి బాపట్ల శ్రీనివాసులు, కార్యనిర్వహవాధ్యక్షులు పొట్లూరు సురేష్, గౌరవ సలహాదారులు తలపల పెంచలరావు, కత్తి కిషోర్ బాబు, కత్తి రాఘవులు, పొట్లూరి లక్ష్మయ్య, కత్తి చెంచయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# మాకు వేతనాలు వేయండి

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 2)**

మాకు వేతనాలు వేయండి అంటూ కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు గత మూడు రోజుల నుండి నిరసన చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ మాకు 3 నెలల నుండి జీతాలు వేయటం లేదని, నాలుగు సంవత్సరాల వరకు రావాల్సిన పిఎఫ్ ఇవ్వటం లేదని మావి చాలీచాలని బతుకులని, మేము వేతనాలతోనే నా కుటుంబాలను పోషించుకుంటున్న పరిస్థితులని వెంటనే మాకు జీతాలు ఇవ్వాలని వారు తెలిపారు. అనంతరం సూపర్డెంట్ డాక్టర్ శకుంతల మీకు జీతాలు వేయించే బాధ్యత మాది అని, మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో పారిశుధ్ధ్య కార్మికులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. వైద్యశాల సూపర్డెంట్ మీడియాతో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యను కాంట్రాక్టర్ తో మాట్లాడటం జరిగిందని, 15వ తేదీ వరకు వారికి వేతనాలు వేయడం జరుగుతుందని, వేతనాలతో పాటు వాళ్లకి రావల్సిన పిఎఫ్ ను వారికి వచ్చేలా చూస్తామని తెలిపారు. వైద్యశాలలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# శ్రీ సీతా సమేత రామచంద్రస్వామికి ఘనంగా పూజా కార్యక్రమాలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 2)**



మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం శ్రీ సీతా సమేత రామచంద్రస్వామి వారికి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శతవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణంతో, జై శ్రీరామ్, జై జై హనుమాన్ వంటి కీర్తనలతో గుడి ప్రాంగణంలో భక్తులు భజనలతో కీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని భక్తులు, గ్రామంలోని ప్రజలు ఆలయ కమిటీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది కిశోర వికాసం





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 2)**

మండలంలోని ముత్తరాజుపాలెంలో శుక్రవారం కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్ కార్యక్రమం సర్పంచ్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమ భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ 11 నుండి 18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత ఆర్థిక స్వావలంబను మెరుగు పరచడంలోనూ, బాలికల శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు , బాలికల్లో ఆత్మ రక్షణ, మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు,కిషోర్ బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలుగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని, బాలికలు అన్ని విధాలుగా ఎదగటానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. అలాగే బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగ, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణవేణి, ఎం ఎస్ కె శాంతి, ఏఎన్ఎం నజ్మా, హేమలత, రామలక్ష్మి, సునీత, అరుణ, ఏ డబ్ల్యు హెచ్ అమృత ఏ డబ్ల్యు డబ్ల్యు గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి సభకు భారీగా తరలిన పొన్నలూరు మండల నేతలు, కార్యకర్తలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 2)**

ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి పొన్నలూరు మండలం నుంచి స్వచ్ఛందంగా కూటమి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి అమరావతికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ పుల్లారావు, వెంకటేశ్వర్లు, చల్లా సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులు పరిశీలన




(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, మే 2)

మండలంలోని పాపాయిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎంపిడిఓ ఏవి రంగనాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు వేతన రేటు ఎక్కువగా రావాలంటే టెక్నికల్ అసిస్టెంట్ ఇచ్చిన కొలతల మేరకు ఖచ్చితంగా పనులు చేయాలని తెలియజేయడం జరిగింది. పీఎంఎస్‌వై, పీఎంజేజేబీవై తదితర భీమా పథకాల ప్రయోజనాల గురించి ఉపాధి హామీ కార్మికులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపివో గురు కుమార్, టిఏ అంబటి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 2)



మండలం లోని యుపీహెచ్‌సీ పరిధిలో దాసరిగడ్డలో శుక్రవారం నిర్వహించిన ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జి క్రిష్ణ పర్యవేక్షించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి నీటి తొట్లు,



డ్రమ్ములు, నీటి పాత్రలను పరిశీలించారు. నీరు నిల్వలు ఎక్కవ కాలం ఉండకుండా వారానికి ఒకసారి శుభ్రం చేసి ఆరబెట్టుకోవాల్సిందిగా తెలిపారు. ఇంటి ఆవరణలో పనికి రాని టైర్లు, కుండలు, రోలు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఉంటే తొలగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కె విజయ, ఎన్ రాణి, ఆశాలు వి నాగమణి, ఎం సుజాత, ప్రజలు పాల్గొన్నారు.

## మధుసూదన్ కుటుంబానిన్ని పరామర్శించిన సినీ నటుడు మంచు విష్ణు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

ఇటీవల జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడిలో మరణించిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి వాసి మధుసూదన్ చనిపోయిన విషయం తెలిసింది. ఆయన కుటుంబాన్ని శుక్రవారం సినీ నటుడు ప్రముఖ హీరో, మోహన్ బాబు కుమారుడు మంచు విష్ణు పరామర్శించారు. వారి కుటుంబంతో మాట్లాడి ఉగ్రదాడి గురించి అక్కడ ఏం జరిగిందో పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మధుసూదన్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పాడు. టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నామని, మరలా మరలా పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

## నేడు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పర్యటన



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేడు జిల్లాలో పలుచోట్ల పర్యటించనున్నట్లు శుక్రవారం అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన రెండవ తేదీ రాత్రి 11 గంటలకు కావలి చేరుకుని అక్కడే బస చేస్తారు. మూడవ తేదీ ఉదయం 9 గంటలకు వింజమూరు సిహెచ్సిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 11:45కు జై భారత్ జై భారత్ హాస్పిటల్ ప్రారంభోత్సవం, సాయంత్రం మూడు గంటలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి పొదలకూరులోని డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.

# ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ కోడెల

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 2)

నవ్యాంధ్ర తొలి సభాపతి, మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలుగు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని పల్నాటి పులిగా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప వ్యక్తి అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. శివప్రసాద్ జయంతి సందర్భంగా నరసరావుపేట లింగంగుంట రోడ్డు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కోడెల శివ ప్రసాద్‌రావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి పున: నిర్మాణం రోజున మహా నాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చెరగని ముద్ర వేసుకున్నారని, త్రాగునీరు, విశాలమైన రోడ్లు, స్మశానవాటికలు, డ్రైనేజీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారన్నారు. కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత కోడెలకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీలో, ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, ఆయన అందించిన సేవలను తెలుగు ప్రజలు మరువలేనన్నారు. కోడెల శివప్రసాదరావు ప్రాతినిధ్య వహించిన నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, శివరాం, ఎమ్మెల్యే అరవిందబాబు, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల రాజధాని త్వరలో సాకారం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 2)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కలల కన్న రాజధాని అమరావతి త్వరలో అన్ని హంగులతో సాకారం కానుండటం ,ఎంతో శుభ పరిమాణం అని, రేపటి తరాల భవిష్యత్తు కోసం అద్భుతమైన, అద్వితీయమైన రాజధానిని అందించాలనే దృఢనిశ్చయంతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అమరావతిలో అమరావతి రాజధాని పునః ప్రారంభ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ పాల్గొనడం ఆనందదాయకమన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేశారని దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చిత్రీకరించారని, కానీ ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మాకు అమరావతి అనే గొప్ప రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా నిర్మించబోతున్న విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి సభ ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే ఇంటూరి మీడియాతో మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని విధాల సహకరిస్తారన్నారు. రాజధాని లేని రాష్ట్రం నుండి ఒక అమోఘమైన రాజధాని కలిగిన రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

## రైల్వే హైస్కూల్‌లో తెలుగు మీడియం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

సమీఉల్లా (బీఎంఆర్ యువసేన) మాట్లాడుతూ మా 1995-96 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బిట్రగుంట ఎంకే ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమం ఉపేంద్ర బాలాజీ అద్భుతంగా నిర్వహించారు. 30 సంవత్సరాల తర్వాత విద్యార్థిని, విద్యార్థులు మా మాస్టర్ టీచర్స్ అందరూ కలిసి పాత జ్ఞాపకాలు మాట్లాడుకుని అందరూ చాలా ఆనందపడ్డారు . అనంతరం మా మాస్టర్స్‌కు మా టీచర్స్‌కు సన్మానం చేసినట్లు తెలిపారు.



# ఘనంగా ప్రారంభమైన పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్

**సంపూర్ణ ఆరోగ్యానికి పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్**
**రైతులు సేంద్రియ పద్ధతిలో పండించే పంటను**
**గిట్టుబాటయ్యే ధరలో మేమే తీసుకుంటాం**
**పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్ స్థాపకులు శ్యామ్ ప్రసాద్‌రెడ్డి**






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్ ఫౌండర్ పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 20 ఏళ్లు పైబడి ఎంతో కష్టపడి ప్రకృతి సేంద్రియంపై ఆధారపడి, అవగాహనతో పంటలు పండిస్తున్నామని తెలిపారు. దేశీయ జాతికి సంబంధించిన ఒంగోలు, పుంగమార్ అనేక జాతులకు చెందిన గోవులను వాటి ఉత్పత్తులను పెంచుతూ, ఆహార గో ఔషధాలతో పంటలు పండిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో 18 రకాల పంటలను సేంద్రియ పద్ధతిలో పంటలు పండిస్తున్నాము. ఆరోగ్యమైన పాలు, స్వచ్ఛమైన కూరగాయలను, ధాన్యపు గింజలను అందిస్తున్నామన్నారు. మేము పండించే ప్రతి వస్తువు బయట మార్కెటింగ్ చేయకుండా తమ స్టోర్ లోనే అమ్ముతామన్నారు. సేంద్రియ పద్ధతిలో పండించే అన్ని వస్తువులు రాగి పిండి, జొన్నపిండి, సజ్జలు, కూరగాయలు పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్ నందు దొరుకుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.రైతులు సేంద్రియ పద్ధతిలో పండించే పంటను గిట్టుబాటు అయ్యే ధరలో మేమే తీసుకుంటామని అన్నారు. యూత్ సేంద్రియ పద్ధతిలో మార్కెటింగ్ చేయడానికి ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. నెల్లూరు ప్రజలు ఒక్కసారైనా పేర్నాటి న్యాచురల్స్ స్టోర్స్ ను సందర్శించవలసిందిగా పేర్కొన్నారు.





# బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత అంగన్‌వాడీలదే



## బాలల సంరక్షణ అధికారిణి శ్రీలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 2)

బాల్య వివాహాలను గ్రామాల్లో అరికట్టాల్సిన బాధ్యత అంగన్వాడీలదేనని బాలల సంరక్షణ అధికారిణి శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మద్రిపూడి ఎంపీడీవో కార్యాలయంలో కిషోర్ వికాస బాలికల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జరిగిన అవగాహన కార్యక్రమనికి ఎంపీడీఓ జగదీష్ అధ్యక్షత వహించారు. కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మాధవిధలత ఆదేశాల మేరకు మరియు బాలల సంరక్షణ అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006ను తప్పక పాటించాలని కోరారు, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 నిండిన తర్వాత వివాహం చేయాలన్నారు,బాల్య వివాహము నేరం చట్టం ప్రకారం శిక్షకు అర్హులవుతారని శ్రీలక్ష్మి తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుంచి జూన్ 10వ తేది వరకు జరగబోయే కార్యక్రమాలు కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతి గురించి గ్రామస్థాయిలో చేయవలసిన కార్యక్రమాలు గురించి అన్ని క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా ఎవరైతే కిషోర్ బాలికలను వారందరిని కూడా పరిచయ వేదికగా పరిచయం చేసుకున్నాము. వీరికి రేపటి నుంచి జరగబోయే ఆక్టివిటీస్ అన్ని కూడా మహిళ పోలీసులు కన్వీనర్ వ్యవహరించాలని శ్రీలక్ష్మి తెలిపారు,ముఖ్యంగా పిల్లలు బాల్యవివాహాలు మరియు లింగ వివక్షత గురికాకుండా చూడాలని, ఆహార ,ఆరోగ్యం, పరిశుభ్రత , వృత్తి నైపుణ్యం లాంటి తదితర అంశాల మీద కూడా వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని శ్రీ లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఐటిసి ప్రదం వెంకటలక్ష్మి (డిసి) అంగన్వాడి సూపర్వైజర్ బి సుచరిత, వైద్యుత్ డాక్టర్ వీరబాబు, ఏపిఎం కోటేశ్వరరావు, అంగన్వాడి కార్యకర్తలు,వివోఏలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





# గర్భిణులకు అవగాహన







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 2)

కిశోర వికాసం సమ్మర్ క్యాంపులో భాగంగా 15 నుంచి 18 సంవత్సరాల బాలికలకు, గర్భవతులకు కొండపి గ్రామ సచివాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన సిడిపిఓ మాధవి లత సూపర్వైజర్ విక్టోరియా రాణి ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 2)

శుక్రవారం జరిగిన అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభలో సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ పతాకగా, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు పునాదిగా నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రపంచ స్థాయి రాజధాని నగరానికి బీజం పడిన శుభ సందర్భాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గం నలుమూలల నుండి అమరావతి పునః ప్రారంభ సభకు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అందరూ క్షేమంగా ఇళ్ళకు చేరాలని కోరారు.





# ప్రాథమిక వైద్యశాల సమీపంలో వీధిలైట్లు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 2)

స్థానిక ప్రాథమిక వైద్యశాల నందు వీధిలైట్లు వెలగక పోవడంతో రాత్రి సమయంలో ప్రాథమిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు వీధిలైట్లు లేకపోవడంతో భయభ్రాంతులకు చెందుతున్నారు. వైద్యశాలకు వెలుపల భాగంలో పిచ్చి మొక్కలు చిల్ల చెట్లు ఉండటంతో రాత్రి సమయంలో వైద్యశాలలోకి పాములు, జెర్రీలు వస్తున్నాయని సిబ్బంది భయంతో బెంబేలు చెందుతున్నారు. సంబంధించిన అధికారులు పట్టించుకుని వీధిలైట్లు వేయాలని సిబ్బంది ప్రజలు తెలిపారు.





# పిచ్చి చెట్లు తొలగించిన మున్సిపల్ సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 2)

కాటూరివారిపాలెంలోని మంగళకాలనీకి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరు వైపుల పిచ్చి చెట్లు పెరిగి వెళ్లే దారి లేక ఇబ్బంది పడుతున్నామని , రాత్రిళ్లు పాములు సంచరిస్తున్నాయని స్థానికులు పొదిలి నగర పంచాయతీ కమీషనర్ కె ఎల్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. కమిషనర్ గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి శుక్రవారం ఉదయం జెసిబి సహాయంతో పిచ్చి చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతిరావు, మున్సిపల్ ఏఈ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్, కూటమి నాయకులు ఆవులూరి నారాయణ, గంధ నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.







# పిడుగుపాటుకు 20 మేకలు మృతి

## నష్ట పరిహారం చెల్లించి బాధిత కుటుంబాన్ని ఆదుకోండి -పీవీ శేషయ్య





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 2)

ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కనిగిరి ప్రాంతంలో శుక్రవారం ఉదయం 6:15 నుండి 7:00 వరకు కురిసింది. ఈ సందర్భంగా కనిగిరి మండలం పోలవరం పంచాయతీ నిమ్మమహేశ్వర పురానికి చెందిన దళిత కుటుంబీకురాలు నూకతోటి శివపార్వతి భర్త లక్ష్మయ్యకు చెందిన మేకల దొడ్డిలోని 20 మేకలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. సమాచారం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా నాయకులు పీవీ శేషయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోయిన మేకల విలువ ఐదు లక్షల వరకు ఉంటుంది. ప్రతి మేక అమడ పిల్లలను ఈనడం ద్వారా కుటుంబానికి ఆర్థికంగా మంచి చేయూతగా తోడ్పడిందని ,ఈ రోజు పిడుగుపాటుకు మొత్తం 20 మేకలు చనిపోవడంతో తమకు బ్రతుకు దెరువు లేకుండా పోయిందని, అప్పుల పాలయ్యామని ఆవేదన చెందారు. తక్షణం చనిపోయిన మేకకు 25000 రూపాయలు వంతున 50% సబ్సిడీతో 5 లక్షలు రుణం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులను సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు ఆలమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు కుర్చీల బహూకరణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 2)

అంగన్వాడీ కేంద్రాలకు పట్టణ బీసీ సెల్ కన్వీనర్ పిన్నిక శివ యాదవ్ శుక్రవారం కుర్చీలు బహుకరించారు. టిడిపి నాయకులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్ ఆధ్వర్యంలో 57, 58 బ్లాక్ అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు అందజేశారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ రవి కుమారి మాట్లాడుతూ స్కూల్‌కు చిన్న, చిన్న సమస్యల కొరత ఉండడంతో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్‌ని సంప్రదించగా తన వంతు కుర్చీలు సహాయం చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ స్కూల్ తరుపున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ స్కూల్ కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

# 8 నుంచి పెంచలకోన బ్రహ్మోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రముఖ దేవాలయమైన శ్రీ పెంచలకోన నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుంచి 14వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదీ అంకుల్ ఆర్పులతో మొదలైన ఈ బ్రహ్మోత్సవాలు తొమ్మిదవ తేదీ శేష వాహన సేవ, పదవ తేదీ హంస వాహనం, 11న సింహ వాహన సేవ, గరుడసేవ, 12వ తేదీన శ్రీవారి తిరు కళ్యాణం, రథోత్సవం జరుగుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లాలోని నలుమూలనందు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రతి ఏటా హాజరవుతారు. ఇప్పటికే బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చలవపందుల వేసి, చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. వివిధ దాతల సహకారంతో మజ్జిగ కూడా వచ్చే యాత్రలకు అందజేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. వచ్చే భక్తుల దృష్టి భోజనం వస్తది ఏర్పాట్లు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు హాజరు కావాలని దేవస్థానం అధికారులు కోరుతున్నారు.

## మధుసూదనరావు కుటుంబాన్ని పరామర్శించిన కొరియోగ్రాఫర్ జానీ దంపతులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

ఉగ్రవాద దాడిలో మరణించిన సోమిశెట్టి మధుసూదనరావు కుటుంబాన్ని పరామర్శించారు జానీ భాయ్ దంపతులు. వారు మాట్లాడుతూ ఆల్ ఆర్ ఇండియన్స్... జాతీయ జెండాలో మూడు రంగులు ఉన్నాయి. అలాగే హిందూ,ముస్లిం,క్రిస్టియన్ మిగిలిన అన్ని మతాలు మన జాతీయ జెండా ఎగిరేంత వరకూ కలిసే ఉంటాం... ఆ జెండా ఎప్పటికీ ఎగిరే ఉంటుంది. కళ్యాణ్ అన్న నువ్వు ఈ కుటుంబానికి చేసిన సహాయం అని అనను అది నీ బాధ్యత.. మీరు ఇస్తానన్న యాభై లక్షలు వాళ్ళ కుటుంబానికి చాలా ధైర్యాన్ని నింపింది అన్నారు. నా ద్వారా చెప్పమన్నారు థాంక్స్ టు కళ్యాణ్ అన్నా అని జానీ భాయ్ అన్నారు. సరిగ్గా నెల కిందట మా పిల్లవాడు మీ అభిమాని మీతో ఫోటో దిగాడు. తన అభిమానిని ఇటువంటి సందర్భంలో కలుసుకోవాల్సి వచ్చిందని బాధపడ్డారు కుటుంబ సభ్యులు. మధుసూదన్ పేరెంట్స్, పిల్లల కోసం ధైర్యంగా ఉండవలసిందిగా జానీ భాయ్ దంపతులు వారికి ధైర్యం చెప్పారు. భారతీయులందరూ కలిసిమెలిసి ఉన్నారు.భారత్ జోలికి వస్తే ప్రతి కుటుంబం నుంచి ఒక సైనికుడు వస్తాడు.. అందులో నేను ముందు ఉంటానని తన దేశభక్తిని ఛాటారు జానీ భాయ్.

## అమరావతి సభలో ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 2)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగిన "అమరావతి" పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అమరావతి సభలో పాల్గొన్న ప్రముఖులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 2)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరుపు "అమరావతి" పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మిలు పాల్గొన్నారు.



# మద్దతు ధర ప్రకటించి పొగాకు రైతన్నను ఆదుకోవాలి

## వైసీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్











(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 2)

కందుకూరు నియోజకవర్గంలోని పొగాకు సాగు చేసిన రైతులు పక్షాన ఎంతవరకైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. రైతు పండించిన పొగాకు పంటకు సరైన మద్దతు ధర కల్పించాలని కోరుతూ శుక్రవారం పొగాక బోర్డు 27 లోని వేలం కేంద్రం రెండులో వేలం తీరును పరిశీలించారు. గత సీజన్లో అత్యధిక రేటు పలికిన పొగాకు పంట కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన కనీస మద్దతు ధర కూడా నేడు పలకటం లేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రైతులు అంటే చులకన భావం ఉందని అన్నారు.రైతుకు పెట్టుబడి సాయం చేయకపోగా కనీస గిట్టుబాటు ధరను కూడా కల్పించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంది.నెల్లూరు జిల్లా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన పొగాకు రైతులను నిట్ట నిలువునా ముంచేసే విధంగా కూటమి ప్రభుత్వ విధానాలు,చర్యలు ఉన్నాయి.అధిక పెట్టుబడులు, భారమైన కౌలు రేట్లు, బ్యారనీ బాడుగలు రైతు నడ్డి విరుస్తున్నందున రైతులకు మద్దతుగా ప్రభుత్వం ఆదుకునే చర్యలు ఏమాత్రం చేపట్టటం లేదు.ఈ సీజన్లో పొగాకు పంట పరిమితిని పెంచుతూ బోర్డు నిర్ణయం తీసుకుంది తప్ప సరైన వేలం ధరను రైతుకు కల్పించలేక పోతుంది అని విమర్శించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమ విధానాల వలన ఇదే సీజన్లో అత్యధిక రేటు పలికింది రైతులకు మంచి లాభాలు వచ్చాయి. ప్రస్తుతం పొగాకు మార్కెట్లో పలుకుతున్న ధరల వల్ల ఈ ఏడాది బ్యారెన్‌కు రెండు నుంచి మూడు లక్షల వరకు నష్టం వచ్చే అవకాశం ఉందని రోజురోజుకు రేట్లు పతనమవుతున్నందున తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకొని పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలతో పాటు ప్రభుత్వ సహకార సంస్థ కూడా వేలంపాటలో పాల్గొని రైతులకు మేలు చేసే విధంగా ధరలు స్థిరీకరించాలని వేలం అధికారికి వినతి పత్రం ఇచ్చి కోరారు. మార్కెట్లో ధరలు వచ్చేవరకు సరుకును కోల్డ్ స్టోరేజీలలో భద్ర పరుచుకునేందుకు అనుగుణంగా రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజీలను ఈ ప్రాంతంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని పొగాకు రైతుల పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించాలి లేకపోతే అనేక మంది రైతుల బ్రతుకులు ఆర్థికంగా చితికి పోయి రోడ్డుపాలు అవుతాయని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు .వేలం పాట ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్ ఒకే రేటు పై నడుస్తుందని బయర్లు ఏమాత్రం ధరలు పెంచడం లేదని సిండికేట్‌గా ఏర్పడి రైతులను దెబ్బతీస్తున్నారని అనేకమంది రైతులు నా వద్ద ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలి లేనిచో రైతుకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాటం చేస్తుంది.జిల్లాలో పొగాకు రైతులతో పాటు మిర్చి కంది రైతులకు కూడా మద్దతు ధర రాక విలవిలలాడి పోతున్నారని బాధిత రైతులకు అండగా వైఎస్ఆర్సిపి నిలబడుతుంది మద్దతు ధర సాధించే వరకు వారితో కలిసి పోరాడుతుందని అన్నారు అవసరమైతే రైతులకు మద్దతుగా మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని పిలిపించి రైతు సోదరులకు అండగా ఆందోళన చేపడతామని తెలిపారు. ముందుగా వేలం కేంద్రాన్ని సందర్శించి ధరల గురించి రైతులతో వాకబు చేశారు. వేలం అధికారితో మాట్లాడుతూ సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, రైతు విభాగం మండల అధ్యక్షులు గోగినేని రామాంజనేయులు, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా, బూత్ కమిటీ రాష్ట్ర నాయకులు గణేశం గంగిరెడ్డి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వివిధ మండలాల అధ్యక్షులు ఈదర రమేష్, అనుమాల లక్ష్మీనరసింహం, నోటి వెంకటేశ్వర్ రెడ్డి, నన్నం పోతురాజు, ఎంపీపీ పెన్నా కిష్టయ్య, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, కల్చర్ వింగ్ జిల్లా అధ్యక్షులు కంపరాజు సాంబశివరాజు, ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమరనాథరెడ్డి గోపాలపురం సర్పంచి కొత్త రాఘవరెడ్డి, వంకాయపాటి వెంకటేశ్వర్లు, అప్పనబోయిన రాజేష్, చీమల శ్రీను, గొర్రెపాటి చెంచురామయ్య,ఇరపని అంజయ్య, సన్నిబోయిన మాధవరావు, పూనాటి ప్రసాదు, సంఘ ప్రసాదు, ఈర్ల వెంకటేశ్వర్లు, కాపులూరి సుబ్బరాయుడు, తాటిపర్తి రమేషు, కాపులూరి మధుసూదన్, షేక్ అబ్దుల్ కలాం, మద్దసాని నవీన్, షేక్ దస్తగిరి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, చేజర్ల వెంకట్రామిరెడ్డి, కొత్త నర్సారెడ్డి, పాటి రమేష్, చుంచు వెంకట్రావు మదన్మోహన్,వల్లూరి కోటేశ్వరరావు, పల్నాటి చెన్నయ్య,తలపనేని గోపి, షేక్ రహీం, సింగరాజు పవన్ కుమార్, జంగిలి ఇస్రాయేలు, ఎల్లావుల మురళి, ఆలూరి సుందర్రావు, షేక్ మస్తాన్, జిల్లెలమూడీ కోటేశ్వరరావు, ద్రోణాదుల చైతన్య, ముప్పరాజు సుభాని, బికారి, మల్లెబోయిన శివకృష్ణ, దేవరకొండ ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి, జంపని అనురాధ, షేక్ ఆదామ్ బీబీ, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి బయలుదేరిన టీడీపీ నాయకులు, అధికారులు




(షణ్ముఖ వెలుగు, కంభం, మే 2)

అమరావతిలో జరిగే ప్రధానమంత్రి సమావేశానికి కంభం నుంచి రెండు బస్సులు బయలుదేరాయి. ప్రయాణికులకు టిఫిన్, వాటర్ బాటిల్స్, ఓ ఆర్ ఎస్ పాకెట్స్, టాబ్లెట్స్, రెండు పూటలా భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, సిడిపివో, నాయకులు తోట శ్రీనివాసులు, కేతం శ్రీనివాసులు, ఆరెపల్లి మల్లికార్జున, గోన చెన్నకేశవులు, ఈవోఆర్‌డి, ఏపీఎం, అంగన్వాడీ సూపెర్వైసర్, విఆర్‌వోలు, పోలీసులు, వెలుగు సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని అమరావతి బయలుదేరారు.






## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 2)

ఆత్మకూరు పర్యటన నిమిత్తం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యవేక్షకులు,ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో హెలి పాడ్ వద్ద జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా కార్యాలయం ఇంచార్జ్ జమీర్ కలిశారు.వారితో ఆత్మకూరు ఎమ్మెల్యే దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె కైవల్య, ఇతర తెలుగుదేశం జనసేన నాయకులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com